తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
21 ఏప్రిల్ 2026
పేజీలు : 8




## విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

**ముస్తాబాద్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)**
ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కేజీబీవీలో ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను ముస్తాబాద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో కిచెన్ అండ్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్కలిసిసోమవారం ప్రారంభించారు. కిచెన్, డైనింగ్ హాల్ఆవరణ, ఫ్రీజర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీవరకు సంక్షేమ వారోత్సవాలను నిర్వహిస్తుందని తెలిపారు. విద్య శాఖను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద నిర్వహిస్తున్నారని, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తున్నారని వివరించారు. ఇప్పటికే డైట్ చార్జీలు 40 శాతం పెంచామని, కాస్మొటిక్ ఛార్జీలు 200 శాతం పెంచామని గుర్తు చేశారు. మెనూ చార్ట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నా మని వెల్లడించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ తదితర వసతులు ప్రజా ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని ఆకాంక్షించారు. త్వరలో ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పాఠశాల విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందుబాటులోకి రానుందని వెల్లడించారు.

**ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలి**
విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులుగా **మిగతా 2లో**

### గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్యం, సదుపాయాలపై

## ప్రత్యేక శ్రద్ధ అవసరం

**విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ, డైట్ నియమాలు కచ్చితంగా అమలు**

**కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) :**
గురుకులాల్లో విద్యార్థుల ఆరోగ్యం, సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్,జూనియర్ కాలేజ్, పెద్దపల్లిని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని, వంటశాలలు,నిల్వ గదులు, తరగతి గదులు, వసతి గృహాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు హైజీన్ ప్రమాణాలు పాటించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సర ప్రారంభానికి ముందే అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యంగా ఉండాలని,పోషకాహార ప్రమాణాలను పాటిస్తూ సరైన డైట్‌ను అమలు చేయాలని సూచించారు. ఆహార భద్రతపై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, వంట ప్రక్రియలో శుభ్రత, నాణ్యతపై రాజీ పడకూడదన్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవసరమైనప్పుడు వెంటనే వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పాఠశాలలో ఉన్న డ్రైనేజ్ సమస్యను పరిష్కరించేందుకు అవుట్‌లెట్‌ను త్వరితగతిన ఏర్పాటు చేసేలా మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. ఈ సందర్భంగా 2026 ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ గారు పతకాలు ప్రదానం చేశారు. కలెక్టర్ చేతుల మీదుగా పతకాలు అందుకున్నందుకు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరా శాఖ అధికారి శ్రీనాథ్,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఏప్రిల్ 20 (జనంసాక్షి) :**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.
సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. రామగిరి మండలం 8 ఇంక్లైన్ కాలనీ కు చెందిన కే.రాజమ్మ 69/ఈ సర్వే నెంబర్లు గల 26 గంటల భూమి ఉందని, తన భూమిని తప్పుడు కాగితాలతో అమ్మినట్లు కాగితాలు చూపించి పట్టా చేయించుకోవాలని చూస్తున్నారని తన సంతకాలు ఫోర్జరీ చేశారని, తన పట్టా ఎవరి పేరు మీద చేయవద్దని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జూలపల్లి మండలం కుమ్మరి కుంట గ్రామానికి చెందిన ఏ. భూమయ్య తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయిందని , ఇంటి నిర్మాణానికి 10 నుంచి 12 లక్షలు ఖర్చు అవుతుందని, అదనంగా డబ్బులు పెట్టే కట్టుకుని స్తోమత తనకు లేదని, ప్రభుత్వం అందించే ఐదు లక్షల రూపాయలతో రేకుల షెడ్డు నిర్మాణం కోసం వెసులుబాటు కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన ఎస్. మదన్ మోహన్ తనకు ఆరు సంవత్సరాల క్రితం రైలు ప్రమాదంలో ఒక కాలు పోయిందని, తనకు ఇంతవరకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కాలేదని, తనకు దివ్యంగుల పెన్షన్, అంత్యోదయ రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పౌరసరఫరాల శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**నూతన భవనంలోకి తంగళ్ళపల్లి తహసీల్దార్ కార్యాలయం ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 20 (జనంసాక్షి);**
విస్తృత సదుపాయాలతో ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయానికి కేటాయించిన నూతన భవనాన్ని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గడ్డం స్వరూప రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పాత భవనంలో కొనసాగుతున్న కార్యాలయాన్ని విశాలమైన, ఆధునిక సదుపాయాలతో కూడిన నూతన భవనంలోకి మార్చడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందించ డానికి అనుకూల వాతా వరణం ఏర్పడుతుందని తెలిపారు. ప్రజల అవసరా లను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ కార్యాలయాలను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు అందించే ప్రతి సేవలో పారదర్శకత ఉండాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా వేగంగా పరిష్కరించా లని రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, సమయపాలనతో సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విస్తృత స్థలంతో, సౌకర్యవంతమైన వాతావరణంతో ఈ నూతన కార్యాలయం ద్వారా ప్రజలు సులభంగా తమ పనులను పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. కార్యాలయ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించి, ప్రజలకు సకాలంలో సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని పెంపొందించే విధంగా ప్రతి అధికారి పని చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ నర్సింగం, తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మీరాజం మరియు వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక చర్యలు

మండల, జిల్లా అధికారులను ఇప్పటికే నియమించామని, వారు రోజు తమ పరిధిలోని విద్యాలయాల్లో మధ్యాహ్న భోజనం చేసి, పరిసరాలు పరిశీలించి.. నివేదిక అందిస్తున్నారని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఇప్పటికే పారిశుధ్య పనులు, ఆరోగ్య వారోత్సవాలు నిర్వహించామని, అరైవ్.. అలైవ్ కార్యక్రమాలు, రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా అవగాహన కల్పించామని, డ్రైవర్లకు కంటి పరీక్షలు, సీపీఆర్, ప్రాథమిక చికిత్స పై అవగాహన, శిక్షణ ఇప్పించామని తెలిపారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహించాలని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లి దండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో కూరగాయలు, పండ్లు స్వచ్ఛంగా ఉండేలా . పోషక విలువలు ఉండేలా ఫ్రీజర్లు అందించామని తెలిపారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కేకే మహేందర్ రెడ్డి, కనమెని చక్రధర్ రెడ్డి జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీవో లచ్చాలు, విద్యాలయం ప్రత్యేక అధికారి, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, జీసీడీఓ పద్మజ, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలత, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, ర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, ఉపసర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు నిలయం - సింగరేణి ఉన్నత పాఠశాల

### సత్తా చాటిన సింగరేణి విద్యార్థులు..



**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రతిభకు నిలయం ? సింగరేణి ఉన్నత పాఠశాల విద్యార్థుల సత్తా మరోసారి రుజువు చేశారు. సెక్టార్?2 సింగరేణి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు విద్యా రంగంలో అద్భుత ప్రతిభ కనబరుస్తూ పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచుతున్నారు. గత విద్యా సంవత్సరంలో ఈ పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలతో అందరి ప్రశంసలు అందుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జూనియర్ కాలేజీలో ఇంటర్ విద్యనభ్యసిస్తున్న బి.మనస్విని, 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఆమె సాధించిన ఈ విజయంతో పాఠశాల పేరు మరింత ఎత్తుకు చేరింది. అలాగే గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ విభాగంలో చదువుతున్న కే. అస్మిత 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలిచింది. ఏం. లోహిత 454 మార్కులు, సాజియా 420 మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు. వీరి ఫలితాలు సింగరేణి పాఠశాల విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయి. ఈ ప్రతిభావంతులైన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఏం.రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బి .సంతోష్, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకం, పాఠశాల ప్రోత్సాహం కలిసి ఈ విజయాలకు కారణమని వారు పేర్కొన్నారు. ప్రారంభ దశ నుంచే విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంపొందిస్తూ, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తున్న సింగరేణి ఉన్నత పాఠశాల మరెందరో ప్రతిభావంతులను తయారు చేస్తూ ఆదర్శంగా నిలుస్తోంది.



## నర్సింగ్ పల్లి లో మహిళ సమాఖ్య భవనానికి భూమి పూజ

**సిరికొండ ఏప్రిల్ 20( జనంసాక్షి)**
సిరికొండ మండలం నర్సింగ్ పల్లి గ్రామం పంచాయితీ పరిధిలో ఈ రోజు మహిళ సమఖ్య భవనానికి భూమిపూజా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తెడ్డు సుగుణ రాజేశ్వర్ గారు, ఉప సర్పంచ్ శ్రవణ్, ఏ పి ఎమ్ మేడం సువర్ణ ,సీఎ శార, మహిళ సంఘ సభ్యులు మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతన విడిసి అధ్యక్షుడు సుభాష్ గౌడ్ కు సన్మానం

**కమ్మర్పల్లి ఏప్రిల్ 20(జనంసాక్షి)**
కమ్మర్పల్లి నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన మల్యాల సుభాష్ గౌడ్ ను సోమవారం రోజున బిఆర్ఎస్ పార్టీ టోన్ అధ్యక్షులు కొంటికండి నరేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ కమ్మర్పల్లి గ్రామ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మైలారం సుధాకర్,ఉప సర్పంచ్ కొత్తపల్లి అశోక్, బద్దం బద్రి,రెంజర్ల మహేందర్,తీగల హరీష్,సంత రాజేశ్వర్,మల్కాయ్ రాజన్న,నవాబ్ పాషా,కోరే నర్సయ్య, బద్దం రాజేష్, బత్తుల వసంత్ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ గంగారెడ్డి



**కమ్మర్పల్లి ఏప్రిల్ 20(జనంసాక్షి)**
మండలంలోని హాసకొత్తూర్ గ్రామంలో సోమవారం రోజున సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నలిమేల రేవతి గంగారెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు నిధులు మాజీ రాజ్యసభ సభ్యులు కేఆర్ సురేష్ రెడ్డి 5 లక్షల రూపాయలు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు మనోహర్ గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ గౌడ్ వార్డ్ సభ్యులు కుందేటి శ్రీనివాస్,కొందేటి పుష్ప,పెద్ది సృజన్, కనుక నర్సయ్య,జుంబరాత్ అశోక్,నాయకులు రమేష్, రాజేశ్వర్,కట్ట చిరంజీవి,లక్ష్మి రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

### జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 20 (జనంసాక్షి);**
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 22 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేసిన సింగరేణి..



**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి స్థలంలో అక్రమ నిర్మాణాల కూల్చివేత సింగరేణి సంస్థకు చెందిన స్థలములో జరుగుతున్న అక్రమ కట్టడాలపై యాజమాన్యం కఠిన చర్యలు చేపట్టింది. సింగరేణి ఏవిక్షన్ డెమోలేషన్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 18న (శనివారం) మిలీనియం క్వార్టర్ కు వెళ్లే దారిలో ఉన్న ఫరూఖ్ కార్ వాషింగ్ సెంటర్ వద్ద సింగరేణి స్థలములో నిర్మించిన కొత్త అక్రమ నిర్మాణాన్ని, ఎస్టేట్స్ డిపార్ట్మెంట్ వారు సెక్యూరిటీ డిపార్ట్ మెంట్ సహాయంతో అక్రమ నిర్మాణాన్ని కూల్చివేయడం జరిగినది. ముఖ్యంగా విలువైన సింగరేణి భూములను అక్రమంగా ఆక్రమించి నిర్మించే కట్టడాలను ఎస్టేట్స్ మరియు సెక్యూరిటీ విభాగాలు సంయుక్తంగా అడ్డుకుంటున్నాయి. సింగరేణి సంస్థకు చెందిన భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్నా ముందస్తు అనుమతులు తప్పనిసరి. అనుమతి లేని అక్రమ కట్టడాలను ఎప్పటికప్పుడు గుర్తించి నిర్దాక్షిణ్యంగా తొలగిస్తాం. ఆక్రమణదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడానికి వెనకాడబోం. అని అధికారులు తెలిపారు.

## జగిత్యాల కు జైత్ర యాత్రకు బయలుదేరిన వ్యాళ్ల హరీష్ రెడ్డి బలగం

**- ప్రజా ఆశీర్వాద సభ ద్వారా ప్రజలకు భరోసా ఇవ్వనున్న గులాబీ అధినేత కేసిఆర్...**

**- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి..**



**గోదావరిఖని, జనంసాక్షి :**
జగిత్యాల జైత్ర యాత్రకు పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి బలగం పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. గోదావరిఖని పట్టణ చౌరస్తా వద్ద గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున సమీకరించారు. అనంతరం పార్టీ నినాదాలతో హోరెత్తించారు. జైత్ర యాత్రకు బయలుదేరే వాహనాల శ్రేణిని పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి మాట్లాడుతూ... జగిత్యాల లో జరిగే కేసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వేలాదిమందిగా రామగుండం నుంచి తరలి వెళ్తున్నామని అన్నారు. అయితే ఈ సభ ద్వారా గులాబీ బాస్ రాష్ట్ర ప్రజలకు భరోసా ఇవ్వనున్నారని ఆయన పేర్కొన్నారు. గులాబీ పార్టీ నాయకులు, కార్యకర్తలు అలాగే వి.హెచ్.ఆర్ ఫౌండేషన్ సభ్యులు వేలాది మందిగా ప్రత్యేక వాహనాల ద్వారా సభకు వెళ్తున్నామన్నారు కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జాహిద్ పాషా, కో ఆప్షన్ మెంబర్ తస్లీమా భాను, పోలాడి శ్రీనివాస రావు మాజీ కార్పొరేటర్లు పాలితం రవి నాయక్, దాతు శ్రీనివాస్, బొబ్బిలి సతీష్, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, టీబీజీకేఎస్ నాయకులు రోడ్డ సంపత్, రాజ్ కుమార్, సురేందర్ ఉద్యమకారిణి పర్ష స్వాతి, పద్మ, మేకల రామస్వామి, బోట్ల పోషం, చొప్పరి శ్రీనివాస్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, సార్ల ఉదయ్, బొడ్డుపల్లి రాజు, ఎండీ ఆతరుద్దీన్, ప్రేమ్ కుమార్, రమేష్, నరేష్, కొండా సురేష్, పోయిల రవి, అనిల్, యుగంధర్ తదితరులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు.

## వికలాంగులకు సరిపడా ఉపకరణాలను అందించాలి

### వీహెచ్పీఎస్ జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ

**బోధన్, ఏప్రిల్ 20 ( జనంసాక్షి ) :**



వికలాంగులకు సరిపడా ఉపకరణాలను అందించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపకరణ పరికరాలు ఇప్పటివరకు రాలేదని, చేతి కర్రలు ట్రై సైకిల్స్ వినికిడి పరికరాలు బ్లైండ్ స్టిక్స్ ఇలాగే మొదలైన ఉపకరణ పరికరాలు ఏ ఒక్కటి కూడా అందుబాటులో లేకపోవడం సిగ్గుచేటన్నారు. వికలాంగులను ఈ విధంగా చిన్నచూపు చూడడం ఈ ప్రభుత్వానికి ఏ విధంగా సమంజసమని అర్థం కావడం లేదన్నారు. గత సంవత్సరంలో బ్యాటరీ ట్రై సైకిల్స్ స్కూటీ పెట్రోల్ స్కూటీ వాటికోసం ఆన్లైన్లో అప్లికేషన్ ఇచ్చాక కూడా వాటిని ప్రతి జిల్లాలో మంజూరు అయిన తర్వాత కూడా కొన్ని జిల్లాలలో వికలాంగులకు అందజేయడం జరిగిందని మరికొన్ని జిల్లాలలో ఇంకా అందజేయలేకపోవడం బాధాకరమన్నారు. ఎమ్మెల్యేలు చైర్మన్లు ఉంటేనే ఈ వెహికల్స్ ఇస్తామనడం బాధాకరమని సంవత్సరాలు తరబడి మేము ఆన్లైన్లో పదిసార్లు అప్లై చేసినప్పుడల్లా 1000 రూపాయలు ఖర్చు పెట్టుకొని మేము ఆన్లైన్లో డబ్బులు ఖర్చు పెట్టుకొని చేసుకున్నప్పటికీ ఇప్పుడేమో వచ్చినటువంటి కొద్దిపాటి వెహికల్స్ ని కూడా వికలాంగులకు అందించడానికి ఎమ్మెల్యేల స్వార్థం కోసం వాళ్ళ యొక్క ఓటు బ్యాంకు పెంచుకోవడం కోసం మా దివ్యాంగులను అవమానించడం బాధ పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ప్రతి జిల్లాలో ఈ వెహికల్స్ ను వారం రోజుల లోపల కచ్చితంగా అందరికీ అందే విధంగా చూడాలని లేకపోతే దీనిపై వికలాంగుల పోరాట సమితి నుంచి పెద్ద ఎత్తున కలెక్టర్ ఆఫీస్ లను ముట్టడించి కలెక్టరేట్ కార్యాలయాలను ధ్వంసం చేయడానికి కూడా మేము సిద్ధపడతామని సుజాత సూర్యవంశీ హెచ్చరించారు.

## మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**సిరిసిల్ల టౌన్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)**




నెహ్రూ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వాసాల హరి ప్రసాద్ అధ్యక్షతన ఆదివారం రోజు సాయంత్రం పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పాఠశాల నివేదికను సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 6వ వార్డ్ కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్ మాట్లాడుతూ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నెహ్రూనగర్ జిల్లాలో నెంబర్ వన్ పాఠశాలగా కొనసాగుతుందని, విద్యార్థులలో విద్యా నైపుణ్యాలు బాగున్నాయని, కావాల్సిన పాఠశాల మౌలిక వసతులు బాగున్నాయని ఎస్, హెచ్, ఆర్లో రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిందని ఉపాధ్యాయు లు సమిష్టికృషితో పనిచేస్తున్నారని, తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశా లలో చేర్పించాలని కోరారు విశిష్ట అతిథి జడ్పిహెచ్ఎస్ నెహ్రూ నగర్ ప్రధానో పాధ్యాయురాలు నాగుల భాగ్య రేఖ మాట్లా డుతూ ఈ పాఠశాలలోని విద్యార్థులు అన్ని రంగాలలో చక్కని ప్రతిభను చూపుతు న్నారని, ఉపాధ్యాయులు చౌరవ అద్వితీ యమనీ పేర్కొన్నారు. ఏ ఏ పి సి చైర్ పర్సన్ చిలుక అరుణ, ఎస్ డి సి చైర్ పర్సన్ అరుకాల లావణ్య, వైస్ చైర్పర్సన్ బొజ్జ సత్య నారాయణ, పాఠశాల అభివృద్ధికి తల్లి దండ్రుల సహకారాన్ని అందజేయాలని ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోవాలని, విద్యార్థులకు బంగారు భవిష్యత్తు అందించాలని తల్లిదండ్రులను కోరారు. అనంతరం విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, శివతాండవనృత్యం , నరసింహావతారం స్కిట్లు, మిస్టర్ జానపద నృత్యాలు, పాటలు, ఉపన్యాసాలతో ఆనందో త్సాహాలతో ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమంలో సహాయ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీరామోజు వేణు, సిద్ధంశెట్టి శ్రీనివాస్, రిటైర్డ్ హెచ్ఎం కేశవరాజు, గణేష్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, లక్ష్మి నరసింహ స్వామి, వేద ప్రకాష్ జోషి, చందన, కరుణ అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

**మల్యాల ఏప్రిల్ 20 (జనంసాక్షి)**



మండల కేంద్రంలోని సాయి ఫంక్షన్ హాల్లో సోమవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ లో భాగంగా గర్భవతులకు శ్రీమంతాలు చేయడం, పిల్లలకి అన్నప్రాసన చేయించడం, ప్రీస్కూల్ పిల్లలకు గ్రాడ్యూషన్ డే కార్యక్రమాలు నిర్వహించారు. చేయడం జరిగింది. ఎంపీడీవో స్వాతి, సర్పంచ్ బుట్ల జయ, ఉపసర్పంచ్ కటకం వినయ్, వార్డ్ మెంబర్స్, సిడిపిఓ వీర లక్ష్మి, ఏసిడిపిఓ అరవింద, సూపర్వైజర్స్ పవిత్ర, శారద, ఈవో శ్రీకాంత్ ఎపిఎం దేవరాజ్ హెల్త్ సూపర్వైజర్ రమణమ్మ, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.



## అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు..

### యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలి..

### ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..



**చిగురుమామిడి ఏప్రిల్ 20 (జనంసాక్షి):** అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు అవుతాయని, పెదలవ్వరు అధర్యపడవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు బొంగోని రజిత సంతోష్ ల గృహప్రవేశం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, తాహాశీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డిలు ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో 341ఇందిరమ్మ ఇండ్లకుగాను 288స్లాబ్ లెవల్లో ఉన్నాయని వాటిని ఈ నెలాఖరులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగ శిరీష వెంకటరమణారెడ్డి, హౌసింగ్ ఏఈ విజయలక్ష్మి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్, ఉపసర్పంచ్ మెదబోయిన రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఓరుగంటి భారతీదేవి, మహమ్మద్ కుతుబుద్దీన్, ఆలయ కమిటీ డైరెక్టర్ గందే రాజయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్లేని సంపత్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలగందుల లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎనగందుల శివకుమార్, కాంగ్రెస్ నాయకులు కక్కర్ల వెంకటేశం, నూనెగొప్పుల ఐలయ్య, ప్రశాంత్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సాలూరలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**బోధన్, ఏప్రిల్ 20 ( జనంసాక్షి ) :**

సాలూర సహకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్, సాలూర సర్పంచ్ సొక్కం లావణ్య రవి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం నిరంతరం కృషి చేస్తుందని అందులో భాగంగా రైతులకు గిట్టుబాటు ధర అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని, రైతులు కేంద్రాలకే మొక్కజొన్న తరలించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ రవీందర్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్, ఉప సర్పంచ్ బుయ్యాన్ సురేష్, మందర్న రవి, కొప్పర్తి క్యాంపు మేదరిమెట్ల సతీష్, ఖాజాపూర్ సర్పంచ్ చింతం నాగయ్య, ఇల్తేపు శంకర్, గణపతి రెడ్డి, సహకార సంఘం కార్యదర్శి సంజీవ్, రైతులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**రుద్రంగి ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

జగిత్యాలలో నిర్వహిస్తున్న కెసిఆర్ సభకు రుద్రంగి మండల కేంద్రం నుండి వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో సుమారు 2 వందల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు బయలుదేరారు. బడి తండా సర్పంచ్ రాందాస్ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షుడు దేగవత్ తిరుపతి ఆధ్వర్యంలో సుమారు వంద మంది కెసిఆర్ సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సెస్ డైరెక్టర్ ఆకుల గంగారం, మండల అధ్యక్షుడు తిరుపతి, బడి తండా సర్పంచ్ రామ్ దాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు దయ్యాల కమలాకర్, వార్డు మెంబర్ ఉప్పులూటి గణేష్, సీనియర్ నాయకులు మంచే రాజేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ కంటే రెడ్డి, చెప్పాలా గణేష్ దయ్యాల నారాయణ లు మాట్లాడుతూ... జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా జగిత్యాలో నిర్వహిస్తున్న కేసీఆర్ సభకు వెళ్లడం జరుగుతుందని అన్నారు.

## యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

**ముత్తారం ఏప్రిల్ 20(జనంసాక్షి)**



యుటిఎఫ్ ముత్తారం మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ జిల్లా నాయకుడు ఎస్ కే. శంషోద్దిన్ మండల కౌన్సిల్ నిర్వహించారు. ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర నాయకుడు మల్లయ్య వ్యవహరించారు. నూతన ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా చేగొండ రాజ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్, వీణ, రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, కార్యదర్శులుగా విద్యాసాగర్, నరేందర్, రమేష్ రెడ్డి, కన్వీనర్ గా మమత, ఎన్నికైన్నారు., ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డి టీ ఎఫ్ వృత్తి నిబద్ధత సామజిక బాధ్యతలు పని చేస్తుందని అన్నారు. అంతేకాకుండా విద్యా రంగంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం తమ వంతు ప్రత్యేక కృషి చేస్తామని అన్నారు. ఉపాధ్యాయుల పి ఆర్ సి, డి ఏ లను ప్రకటించి ఓ పి ఎస్ విధానమును అమలు చేసి కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిశీలించే విధంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

## ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌజ్ నిర్మాణానికి భూమి పూజ

**బోధన్, ఏప్రిల్ 20 ( జనంసాక్షి ) :**

సాలూర మండల కేంద్రంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్లు మోడల్ హౌస్ నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. ఈ మేరకు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్, టిపిసిసి డెలిగేట్ గంగా శంకర్, సాలూర సర్పంచ్ సొక్కం లావణ్య రవి, అల్లే రమేష్, మందర్న రవి, కొప్పర్తి క్యాంపు సర్పంచ్ మేదరిమెట్ల సతీష్, హుంస సర్పంచ్ మర్కల్ శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

**బోధన్, ఏప్రిల్ 20 ( జనంసాక్షి ) :** జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో ? బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా, జిల్లా మహిళా–శిశు?వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బోధన్ పట్టణం గాంధీనగర్ లో సోమవారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాని ఉద్దేశించి డిహెచ్ ఈ డబ్ల్యూ జిల్లా సమన్వయకర్త స్వప్న గారు మాట్లాడుతూ, బాల్యవివాహాలను అరికట్టడంలో మహిళలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం కఠినమైన శిక్షలు(రెండు సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమానా) ఉన్నాయని తెలిపారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరిస్తు పిల్లల చదువు కుంటుపాడుతుందని అదేవిధంగా ఆడపిల్లలు అనారోగ్య సమస్యలకు గురి అవుతారని తెలియజేస్తూ, ఈ అవగాహనతో ప్రజలు సమాజంలో మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా రాకాసిపేట్ సెక్టర్ సూపర్వైజర్ రాధిక మాట్లాడుతూ, బాల్యవివాహాల నిర్మూలనలో మహిళాశిశు సంక్షేమ శాఖ చేపడుతున్న చర్యలను వివరించారు అదేవిధంగా పోషణ పక్వాడ్ కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో ప్రీ స్కూల్ సంసిద్ధత మరియు గ్రాడ్యుయేషన్ డే నిర్వహణ గురించి సవివరంగా తల్లులకు పిల్లలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, గాంధీనగర్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సాహితీవేత్త తూము నర్సయ్య ను అభినందించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

❍ నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన రచయిత

❍ జిల్లాలో జరిగే ప్రతి కార్యక్రమం లో తను వాక్షా తుర్యంతో అతిథులను మంత్రముగ్ధులను చేస్తారు

**పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** ప్రముఖ రచయిత,వ్యాఖ్యాత తూము నర్సయ్య సాహితీ కృషికి గాను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.సోమవారం నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య ను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.జిల్లా స్థాయిలో జరిగే వివిధ కార్యక్రమాలకు నర్సయ్య వ్యాఖ్యాతగా(యాంకర్ )వ్యవహరిస్తూ, తన వాక్చాతుర్యంతో అతిథులను, ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నారని కలెక్టర్ కొనియాడారు.నర్సయ్య రాసిన కవితలు సామాజిక స్పృహను, మానవ విలువలను, ప్రకృతి సౌందర్యాన్ని, ప్రేమానురాగాలను ప్రతిబింబిస్తున్నాయని,క్లిష్టమైన భావాలను సైతం సామాన్యులకు అర్థమయ్యేలా సరళమైన పదాలతో వ్యక్తీకరించడం నర్సయ్య ప్రత్యేకత అని, వారి కవితలు పాఠకులను ఆలోచింపజేస్తాయని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.నేను మీ నాను అనే పుస్తకాన్ని రచించిన సందర్భంగా నర్సయ్య కు జిల్లా కలెక్టర్ హృదయపూర్వక



# బసవేశ్వర ఆశయాలను ఆచరిస్తే సమాజంలో సమానత్వం సాధ్యం

## అదనపు కలెక్టర్ డి. వేణు



**పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** బసవేశ్వర ఆశయాలను,ఆలోచనలను మన మందరం ఆచరిస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి. వేణు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, బసవేశ్వరుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అదనపు కలెక్టర్ డి. వేణు మాట్లాడుతూ బసవేశ్వరుడు సమాజంలో ఉన్న కుల వ్యవస్థ, అసమానతలు తొలగించేందుకు కృషి చేసిన గొప్ప సంస్కర్త అని తెలిపారు. "కాయకవే కైలాసం"అనే సిద్ధాంతంతో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలని,శ్రమకు గౌరవం ఇవ్వాలని బోధించారని పేర్కొన్నారు. సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపన కోసం బసవేశ్వరుడు అనుభవ మంటపాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు స్వేచ్ఛగా అభి.ప్రాయాలను వ్యక్తం చేసే వేదిక కల్పించారని తెలిపారు. మహిళలకు సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేయడంతో పాటు, విద్య, ఆధ్యాత్మికత ద్వారా సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారని చెప్పారు.సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందాలంటే బసవేశ్వరుని ఆలోచనలు ఎంతో అవసరమని, ఆయన చూపిన మార్గంలో నడవాలని పిలుప ౣనిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్,బీసీ అభివృద్ధి శాఖ అధికారులు,సిబ్బంది,ఇతర జిల్లా అధికారులు,ఉద్యోగులు,తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల జిల్లా కార్యవర్గంలో బూరుగు సంతోష్ కు చోటు

- జిల్లా ప్రచార కార్యదర్శిగా నియామకం

- హర్షాతి రేఖలు వ్యక్తం!!

సుల్తానాబాద్,ఏప్రిల్ 20(జనంసాక్షి) : జిల్లా సహకార సంఘాల నూతన కార్యవర్గంలో సుల్తానాబాద్ ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం సీఈఓ బూర్గు సంతోష్ కు చోటు లభించింది. జిల్లా ప్రచార కార్యదర్శిగా నియామకం చేశారు. దీంతో జిల్లా వ్యాప్తంగా హర్షాతి రేఖలు వ్యక్తం అవుతున్నాయి.బూరుగు సంతోష్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా,నూతనంగా సహకార సంఘాల జిల్లా ప్రచార కార్యదర్శిగా నియామకం అయిన బూర్గు సంతోష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో బాధ్యతయుతమైన పదవిని అప్పగించినందుకు సంతోష్ కృతజ్ఞతలు తెలిపారు. దీంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని, సహకార సంఘాలలో పనిచేస్తున్న సీఈఓ ల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తానన్నారు. తమ న్యాయమైన సమస్యల పట్ల నిరంతర కృషి చేస్తానని భుర్గు సంతోష్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.






# అన్నం పరబ్రహ్మ స్వరూపం. యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో గోదావరిఖనికి చెందిన స్వర్గీయ నామని రాయమల్లు ప్రథమ వర్ధంతి సందర్భంగా మనవరాలు వేముల కావ్య వేముల నవ్యశ్రీ, తాత జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు. మనం ఎన్ని డబ్బులు ఇచ్చిన ఎంత వజ్రవైఢూర్యాలు ఇచ్చిన ఇక చాలు అని అనరు కానీ మనము కడుపునిండా భోజనం పెడితే తిన్న తర్వాత ఇక చాలు అని చెప్పే ఏకైక పదం ఎక్కడి నుండి వస్తుందంటే కేవలం అన్నదానం ద్వారా వస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరు జీవితంలో ఒక్కసారి అయినా ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేసి కోటి జన్మల పుణ్యం కట్టుకోవాలని అన్నారు .ఈ అన్నదానానికి కాల్వ శ్రీరాంపూర్ బిజెపి నాయకులు చిలువేరి సంపత్ కుమార్ తెలపగా, ఈ అన్నదానం నిర్వహించడం జరిగినదన్నారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ డిఆర్డిఏ ఇన్చార్జి ఎపిఓ సెంటర్ ఇంచార్జ శ్రీనివాస్ ఫౌండేషన్ సభ్యులు దేశెట్టి రమేష్ కామని నిక్లేష్ సరస్వతి.. కళ్యాణి తదితరులు పాల్గొన్నారు..



# బండి సంజయ్‌కు శ్రీ సీతారామాంజనేయ దేవాలయ ప్రారంభోత్సవానికి ఆహ్వానం

**వీణవంక ఏప్రిల్ 20 (జనంసాక్షి)**

వీణవంక మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ దేవాలయాన్ని ఈ నెల 27,28,29 తేదిలలో ప్రారంభించనున్నారు.ఇట్టి ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రావలసిందిగా కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు కరీంనగర్ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆలయ ప్రతిమను బహుకరించి ఆలయ ప్రారంభోత్సవానికి తప్పకుండా రావలసిందిగా ఆహ్వానించిన మల్లారెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బారతీయ జనతాపార్టీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు పుప్పాల రఘు,వీణవంక మండల ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు పల్లెర్ల కిరణ్ గుప్తా,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

- జిల్లా విద్యాశాఖ అధికారి జి.శారద

- ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షకు (100%) మంది విద్యార్థులు హాజరు



**పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** జిల్లాలో ఓపెన్ స్కూల్10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా విద్యాశాఖ అధికారి జి. శారద సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఓపెన్ పదో తరగతి పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (972) మంది హాజరు కావాల్సి ఉండగా,(883) మంది హాజరు కాగా,(89) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, (90.84%) హాజరు శాతం నమోదు కావడం జరిగింది అని, ఇంటర్మీడియట్ పరీక్షకు (1542) మంది హాజరు కావాల్సి ఉండగా (1402) మంది హాజరు కాగా,(140) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, (90.63%)నమోదు కావడం జరిగిందని ఇట్టి పరీక్షకు సంబంధించి ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**పెద్దపల్లి,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాటారం లో జరిగే బహిరంగ సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోసాని మల్లేష్, కోట శ్రీనివాస్, దాగెటి సాగర్,కోట శరత్ బొంకురి సునీల్ రాజ్ కోట కిరణ్ చాట్ల శెంకర్, అవునూరి సంపత్, గజ్జల్ల శ్రవణ్, బొంకురి కనుకయ్య కొమ్ము రవి,కొమ్ము దశరథం,కాటం బీమయ్య మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# వెంగమాంబ హోటల్ & మెస్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే సిహెచ్ విజయ రమణారావు



**పెద్దపల్లి, ఏప్రిల్ 20 (జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ వద్ద శ్రీ వేంగమాంబ హోటల్ మరియు మెస్ ను ప్రారంభించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణారావు మరియు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఈకార్యక్రమంలో హోటల్ నిర్వాహకులు మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు..

○కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు 2389రూపాయల మద్దతు ధర..

○కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..

○3గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు..

**చిగురుమామిడి ఏప్రిల్ 20(జనంసాక్షి):** ప్రభుత్వం తరపున ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని,రైతులు కష్టించి పండించిన పంటను దళారులకు విక్రయించి మోసపోవద్దని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం,లంబాడిపల్లె, పీచుపల్లె గ్రామాల్లో సోమవారం డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఎస్ఓ నర్సింగరావు,డిఎం రజనీకాంత్ లతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం మద్దతు ధరతో క్వింటాలుకు 2389రూపాయలకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ,దళారుల బారిన పడకుండా రైతులను ఆదుకుంటోందని,నాణ్యమైన ధాన్యాన్ని సెంటర్లకు తరలించి మద్దతు ధరను పొందాలని చెప్పారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ముందుకు వెళుతుందని తిరుపతిరెడ్డి పేర్కొన్నారు.కొనుగోలు సెంటర్ల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సెంటర్ ఇంచార్జ్ లకు సూచించారు.యుద్ధ ప్రాతిపదికన అన్ని గ్రామాల్లోని సెంటర్లను ప్రారంభిస్తామని వారు చెప్పారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ దృష్టి తీసుకెళ్లి పరిష్కరించేందుకు



కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్,సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచులు కాటం సంపత్ రెడ్డి,బోయిని రమేష్,పీచు సత్యనారాయణ రెడ్డి,డీసీఎంఎస్ సెంటర్ నిర్వాహకులు ఇనుగాల కిష్టారెడ్డి,చీల లక్ష్మారెడ్డి,కర్ర అశోక్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ కుతుబుద్దీన్,ఉపసర్పంచులు దెంచనోజు సదాచారి,నక్క ఓదెలు యాదవ్, పూదరి పరుశరాములు గౌడ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి పద్మావతి,నాయకులు చిట్టుమల్ల రవీందర్, ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, పచ్చిమట్ల జగన్ గౌడ్, పోటు మల్లారెడ్డి,అచ్చ రవీందర్,పింగిలి సంపత్ రెడ్డి,బొట్టు సంపత్,నల్లాల మధుసూదన్ రెడ్డి,ఆది శ్రీకాంత్, మంద లక్ష్మణ్,బండి ఆదిరెడ్డి,మాజీసింగిల్ విండో డైరెక్టర్ ముద్రకోల రాజయ్య, పచ్చిమట్ల లక్ష్మి,మహమ్మద్ రసూల్, సంజీవరెడ్డి,ఏఈఓ ఫర్విద్ మహమ్మద్,రైతులు, పలువురు వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన సాలూర ఎంపీడీవో శ్రీనివాస్

**బోధన్, ఏప్రిల్ 20 ( జనంసాక్షి ) :** సాలూర మండలం కొప్పర్తి క్యాంపు గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను సోమవారం సర్పంచ్ ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని చెరువులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించడంతో పాటు కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. అలాగే కూలీలకు



మంచినీటి సౌకర్యంతో పాటు నీడ సౌకర్యం కల్పించాలన్నారు. మరీ ముఖ్యంగా ఫస్ట్ ఎయిడ్ చికిత్స బస్సును అందుబాటులో ఉంచాలని ఎంపీడీవో శ్రీనివాస్ ఆదేశించారు. ఆయన వెంట ఉపాధి హామీ పథకం పథకం ఫీల్డ్ అసిస్టెంట్ ఉన్నారు.

## సాహిత్య రంగంలో డాక్టర్ మలయశ్రీ పాత్ర మరువలేనిది

### సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 20 ( జనం సాక్షి )** మానవత్వవాది, హేతువాది, అభ్యుదయ భావాలు కలిగిన గొప్ప వ్యక్తిగా డాక్టర్ మలయశ్రీ నిలిచారని సిపిఐ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. సాహిత్య రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. కరీంనగర్ జిల్లా రేకుర్తి వాస్తవ్యులు, ప్రముఖ కవి-రచయిత డాక్టర్ మలయశ్రీ ఇటీవల మరణించడంతో సోమవారం ఆయన నివాసానికి చాడ వెంకటరెడ్డి, సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ కలిసి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మలయశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ, వామపక్ష అభ్యుదయవాదిగా మలయశ్రీ కవితా రచనల పట్ల ప్రత్యేక ఆసక్తి చూపారని, మానవ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లను లోతుగా అధ్యయనం చేసి అనేక రచనలు చేసి పుస్తకాల రూపంలో ప్రజలకు అందించారని తెలిపారు. కులాలు, మతాలు, మానవత్వానికి సంబంధం చిన అంతర్లీన అంశాలపై అనేక కవితలు, సామెతలు రచించిన గొప్ప సాహితీవేత్త అని కొనియాడారు. దోపిడీ రహిత సమాజం, సమానత్వం ఉన్న వ్యవస్థ కోసం మలయశ్రీ జీవితాంతం కృషి చేశారని అన్నారు. సుమారు 30 ఏళ్ల క్రితం తాను చిగురుమామిడి మండల పరిషత్ అధ్యక్షుడిగా, సిపిఐ జిల్లా కార్యదర్శిగా



పనిచేస్తున్న సమయం లో మలయశ్రీ రచించిన "సామెతలు ? హేతువాదం" పుస్తకాన్ని తనకు అంకితం చేయడం గర్వకారణమని పేర్కొన్నారు. మలయశ్రీ కవి, రచయిత మాత్రమే కాకుండా హేతువాది, నైతిక విలువలు కలిగిన వ్యక్తిగా జీవించారని, ఆయన పేరు సాహిత్య రంగంలో చిరస్థాయిగా నిలిచేలా కృషి చేస్తానని తెలిపారు. ఎల్ఎండీ పరిధిలో కరీంనగర్ జిల్లా స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మేధో వికలాంగుల పాఠశాలలో మలయశ్రీ రచనలపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తామని వెల్లడించారు. నేటి తరం ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమల్ల సమ్మయ్య, గూడెం లక్ష్మీ, పైడిపల్లి రాజు, హుస్నాబాద్ మండల కార్యదర్శి గడిపె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ధర్నా

**కరీంనగర్ టౌన్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)** ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ముందు సానిటేషన్ సిబ్బంది, పేషంట్ కేర్ వర్కర్లు, సెక్యూరిటీ గార్డులు, ప్లంబర్లు కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్కు వినతి పత్రం సమర్పించారు.కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలను తక్షణమే చెల్లించాలని, ప్రతి కార్మికునికి రెండు జతల యూనిఫాం మరియు ఐడి కార్డులు అందించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ మాట్లాడుతూ, ఆసుపత్రిలో పనిచేస్తున్న సుమారు 250 మంది కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలని పలుమార్లు ఏజెన్సీ యాజమాన్యానికి, ఆసుపత్రి అధికారులకు విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు స్పందన లేదని విమర్శించారు. బడ్జెట్ ఉన్నప్పటికీ వేతనాలు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు.కార్మికులకు చివరిసారిగా నాలుగు సంవత్సరాల క్రితం యూనిఫాంలు ఇవ్వగా, ప్రస్తుతం అవి చినిగిపోయి ఉపయోగించలేని స్థితిలో ఉన్నాయని తెలిపారు. ఈ విషయాన్ని అనేకసార్లు ఏజెన్సీ దృష్టికి తీసుకెళ్లినా



పట్టించుకోవడం లేదన్నారు.అదనంగా, కార్మికులకు రెండు జతల యూనిఫాంలు, గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని, ఏజెన్సీ వ్యవస్థను రద్దు చేసి వేతనాలను నేరుగా ప్రభుత్వమే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కార్మికులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, కార్మికులందరికీ ఈఎస్ఐ హెల్త్ కార్డులు, కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని కోరారు.ఈ సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు పి. అరుణ్, కార్మికులు రాజు, అరుణ, సలీం, శంకరమ్మ, తిరుపతి, రాజయ్య, మల్లయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12వ వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు చేయాలి

### - హెచ్చరించిన బిఎంఎస్.. - బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య..

**గోదావరిఖని, జనంసాక్షి:** బొగ్గు గని కార్మికుల కోసం 12వ వేజ్ బోర్డు (జెబిసిసి ఐ-12) కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని బిఎంఎస్ డిమాండ్ చేసింది. బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



మాట్లాడుతూ, 11వ వేతన ఒప్పందం గడువు 30 జూన్ 2026తో ముగుస్తున్న ప్పటికీ, కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యాలు ఇప్పటివరకు కమిటీ ఏర్పాటు విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.కార్మికుల సమస్యల పట్ల యాజమాన్యాల నిర్లక్ష్య ధోరణి కారణంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అధికారుల వేతనాల విషయంలో ఉదారంగా వ్యవహరిస్తూ, కార్మికుల విషయంలో మాత్రం నిర్లక్ష్యం చూపుతున్నారని ఆక్షేపించారు. కార్మిక సంక్షేమ పథకాలు, సెలవులు తగ్గించడం వంటి నిర్ణయాలు ఆందోళనకరమని పేర్కొన్నారు. త్వరలోనే గనుల వద్ద మరియు జీఎం కార్యాలయాల ముందు నిరసనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ యూనియన్ లో చేరిన పిట్టల శ్రీనివాస్ జనరల్ అసిస్టెంట్ కు కండువాతో ఆహ్వానం పలికిన బిఎంఎస్ శ్రేణులు.కర్రావుల మహేష్ ఏరియా ఉపాధ్యక్షులు అధ్యక్షతన పెంచాల వెంకటస్వామి పిట్ కార్యదర్శి ఆధ్వర్యంలో పాల్గొన్న మాదాసి రవీందర్ కేంద్ర కార్యదర్శి, ఈముల సత్యనారాయణ కేంద్ర కమిటీ సభ్యులు,సంగాని సాంబయ్య జాయింట్ సెక్రెటరీ ఎల్లావుల కోటయ్య బోడకుంట రాజేశం, చెన్న సతీష్, పోతరవేణి విజయ్ కుమార్ పింగిలి అజయ్ కుమార్,ఆరేపల్లి వెంకట్రాజం, కుమ్మరి నగేష్, మేడ అజయ్ కుమార్, గడ్డం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు అంబీరు శ్రీనివాస్ ను పరామర్శించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుపతి యాదవ్

**మంథని,(జనంసాక్షి) :** మంథని నియోజక వర్గం పరిధిలోని కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు అంబీరు శ్రీనివాస్ కిడ్నీ స్టోన్స్ సర్జరీ చేయించుకొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా..



సోమవారం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకొని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్, సర్పంచ్ రంగు సత్యనారాయణ, ఆదివరాహ స్వామి దేవస్థానం చైర్మన్ ముత్యాల దామోదర్, రొంపికుంట మాజీ సర్పంచ్ కమ్మగొని మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు ఇనగంటి రామారావు, సయ్యద్ ఇక్బాల్, కిషన్ రెడ్డి, గొర్రె నరేష్, మల్యాల విజయ్, జంగపల్లి చిన్న శ్రీను, జంగపల్లి తిరుపతి, జంగపల్లి రవి తదితరులు ఉన్నారు.

# పుట్టిన రోజు వెల్లువిరిసిన మానవత

- చంద్రపాల్ దంపతుల ఆదర్శం..
- నిరుపేద కుటుంబానికి నిత్యావసరాల అందజేత..



**గోదావరిఖని, జనంసాక్షి :**
తన సతీమణి పుట్టినరోజున ఓ నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం అందించాలనే ఆలోచన రావడం అభినందనీయమని పోతుల చంద్రపాల్-నీనా మార్గరెట్ దంపతులు, కుటుంబ సభ్యులను పలువురు అభినందించారు. సోమవారం స్థానిక చంద్రశేఖర్ నగర్ కు చెందిన పోతుల నీనా మార్గరెట్ పుట్టినరోజును పురస్కరించుకొని భర్త, సింగరేణి విశ్రాంత ఉద్యోగి, ఓసి-1 ఈపీ ఆపరేటర్, కళాకారుడు, క్రీడాకారుడు చంద్రపాల్, కుటుంబ సభ్యులు జ్యోతి గాంధీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక గంగానగర్ లోని లారీ డ్రైవర్ మమతగిరి సతీష్ కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, స్వీట్లు అందజేశారు. లారీ డ్రైవర్ సతీష్ గత ఐదు సంవత్సరాల క్రితం ఒక ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, కాళ్ళు చచ్చుబడి పడకకే పరిమితమయ్యాడు. కుటుంబ పోషణ భారంగా మారిన ఆ కుటుంబం గురించి తెలిసిన చంద్రపాల్.. తన సతీమణి నీనా మార్గరెట్ పుట్టినరోజు పురస్కరించుకొని కుటుంబ సభ్యులతో కలిసి సతీష్ ఇంటికి వెళ్లి 25కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పుట్టినరోజున బంధుమిత్రులు, కుటుంబ సభ్యుల మధ్య పుట్టినరోజు వేడుకలు ఆర్భాటంగా చేసుకోవడంకన్నా, నిరుపేద కుటుంబానికి ఆపన్న హస్తం అందించాలనే ఆలోచన రావడం అభినందనీయమన్నారు. ఇది స్ఫూర్తిగా తీసుకొని మరింతమంది తమ పుట్టినరోజు, వివాహ దినోత్సవం సందర్భంగా సమాజంలో సాయం కోసం ఎదురుచూస్తున్న వారిని ఇతోధికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ముత్తారం మండలం సీతంపేట సర్పంచ్ గా ఎన్నికైన గంగానగర్ వాసి ఇండ్ల కృష్ణవేణిని ఆత్మీయంగా సత్కరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో నీనా మార్గరెట్ తో పాటు చంద్రపాల్ కుటుంబ సభ్యులు జాన్ ఈవెన్, శాంతి నిరీక్షణ, ఫౌండేషన్ నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ, మేజిక్ రాజా, హరి, అంజన్న, బోడకుంట వెంకట్రాజం, వెంకటలక్ష్మి, తిరుపతి, సిద్ధూ, సతీష్ భార్య ఉమ తదితరులున్నారు.

## మేయర్ చేతులమీదుగా వైద్య శిబిరం ప్రారంభం..



**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక బెతేల్ దర్శన సంఘం ఆవరణంలో పీఎన్ఆర్ దాతృత్వ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మహంకాళి స్వామి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, సంస్థ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీ యమని, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. హైదరాబాద్ నుండి వచ్చిన వైద్యుల బృందం నిస్వార్థ సేవలను ప్రశంసించారు. అనంతరం మేయర్ స్వయంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం విశేషం. ఈ కార్యక్రమంలో 45వ డివిజన్ కార్పొరేటర్ కౌటం సతీష్, సంస్థ అధ్యక్షుడు పెంద్రు డిలైట్ నతనియేల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, పెంద్రు జీవన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు పెంద్రు ప్రజ్వల, కార్యవర్గ సభ్యులు దాసరి బాలకృష్ణ, జాన్ ప్రశాంత్, ప్రసన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇంటర్ డినామినేషనల్ పాస్టర్స్ ఫెలోషిప్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, కమిటీ సభ్యులు, మీడియా ప్రతినిధులు, స్వచ్ఛంద కార్యకర్తలు, సంఘ సభ్యులు మరియు వివిధ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా అనేక మంది ప్రజలు ఆరోగ్య పరీక్షలు చేయించుకొని వైద్య సేవలు పొందారు.

### మహిళా మండలి భవన నిర్మాణ పనులను ప్రారంభించిన టిపిసిసి డెలిగేట్ గంగాశంకర్



**బోధన్, ఏప్రిల్ 20 ( జనంసాక్షి ) :**
బోధన్ మండలం బండారుపల్లి గ్రామంలో మహిళా మండలి భవన నిర్మాణ పనులను సోమవారం డిపిసిసి డెలిగేట్ గంగా శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు పెద్దపీట వేయడంతో పాటు వారు సమావేశాలు నిర్వహించేందుకు ప్రతి గ్రామానికి ఒక మహిళా మండలి భవనాన్ని నిర్మించే విధంగా నిధులను బోధన్ ఎమ్మెల్యే ప్రభుత్వ సలహాలు సుదర్శన్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు. మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో అభివృద్ధి బాటలో పయనించాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంను ఆదరించాలని టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో బండారుపల్లి సర్పంచ్ కాడి సాయిలు, కార్యదర్శి గంగామణి, ఉప సర్పంచ్ సుభాష్, పీఆర్ ఏఈ లిఖిత, పోతారెడ్డి, గణపతి రెడ్డి, సుందర్ రాజ్, లక్ష్మయ్య, పండిత్ రావ్, గణేష్ పటేల్, దత్తు, నీలకంఠ రావు, విఠల్, గంగామణి, సావిత్రి, గోదావరి, దిగంబర్, అబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



## జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో సిరికొండ మండలం వాసులు

**సిరికొండ ఏప్రిల్ 20( జనంసాక్షి).**
సిరికొండ మండలం నుండి జగిత్యాల జిల్లాలో జరుగుతున్న భారతీయ రాష్ట్ర సమితి ప్రజా ఆశీర్వాద సభకు మండలంనకు చెందిన పలువురు నాయకులు తరలివెళ్లారు. ఇట్టి కార్యక్రమం లో సిరికొండ మండల భారతీయ రాష్ట్ర సమితి అధ్యక్షులు నరవోయినా శ్రీనివాస్, తలకట్ల గంగారెడ్డి, సంతోష్ రెడ్డి, పొతునురు సర్పంచ్ మహిపాల్ నాసిర్ మరియు యువకులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## గౌడ కులస్తులు ముక్తకంఠంతో ప్రశ్నించాలి



**సిరికొండ ఏప్రిల్ 20 (జనంసాక్షి):**
రాష్ట్రంలోని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కుల గణన సమగ్ర సర్వే జాబితా లో గౌడ కులస్తుల జనాభాను తక్కువ చేసి చూపించడం పై గౌడ కులస్తులు ముక్తకంఠంతో ప్రశ్నించాలి అని సిరికొండ మండల గౌడ యూత్ అధ్యక్షుడు కోరేపు శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. రాష్ట్రం లోని పట్టణ ప్రాంతాల్లో గ్రామీణ ప్రాంతాల్లో దాదాపుగా అన్ని గ్రామాల్లో గౌడ కులస్తులు ఉంటారని గ్రామంలో అందరితో కలిసి మెలసి ఉంటూ గ్రామాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తారు. అలాంటి గౌడ జనాభాను సమగ్ర కులజనన సర్వేలో 16,30,187 గా4.6% గా మాత్రమే చేసి తక్కువ చూపించారని తెలపారు దీనిని రాష్ట్రంలోని వివిధ పార్టీల గౌడ నాయకులు,ఉద్యోగులు, గౌడ కుల సంఘాల నాయకులు, యువకులు ప్రతి ఒక్కరూ ప్రశ్నించాలని కోరారు.



## వీణవంక షార్ట్ ఫిలిం విడుదల చేసిన ఎస్ఐ ఆవుల తిరుపతి

**వీణవంక ఏప్రిల్ 20 (జనం సాక్షి)**
వీణవంక మండల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో ఇప్పలపల్లి గ్రామానికి చెందిన ఈదునూరి వర్షిత్,తన టీం కలిసి రూపొందించిన ఆపరేషన్-ఉ అనే షార్ట్ ఫిలిం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మొదట ఆసక్తిగా అనిపించవచ్చు,కానీ అవి ఆరోగ్యం, కుటుంబం,భవిష్యత్తును నాశనం చేస్తాయి. డ్రగ్స్ అలవాటు వల్ల తీవ్రమైన వ్యాధులు,మానసిక ఒత్తిడి, ఆర్థిక నష్టం,జీవిత అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంటుంది. ఒక తప్పు నిర్ణయం మీ జీవితాన్ని పూర్తిగా మార్చివేయవచ్చు. డ్రగ్స్ కు నో చెప్పండి ? జీవితానికి ఎస్ చెప్పండి. మీ జీవితంలోమంచి స్నేహితులను ఎంచుకోండి,మీ లక్ష్యాలపై దృష్టి పెట్టండి. ఎవరికైనా డ్రగ్స్ సమస్య ఉంటే, వారికి సహాయం చేయమని ప్రోత్సహించండి. తెలివిగా ఉండండి. సురక్షితంగా ఉండండి. డ్రగ్స్‌కు దూరంగా ఉండండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆధర్శ ఫ్రెండ్స్ యూత్ అధ్యక్షుడు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ఉప సర్పంచ్ ఈదునూరి నవీన్,వార్డు సభ్యులు చుక్క రాజు,తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక లో వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉచిత కంప్యూటర్ శిక్షణ యఫ్ టివి అధినేతపాడి ఉదయ్ నందన్ రెడ్డి



**వీణవంక ఏప్రిల్ 20 (జనం సాక్షి)**
వీణవంక మండల కేంద్రంలో మాడ్రన్ విలేజ్ విజన్ సంస్థ ద్వారా గత16 సంవత్సరాలుగా ఉచితంగా కంప్యూటర్ ట్రైనింగ్ ద్వారా టెక్నికల్ స్కిల్స్ నేర్పిస్తున్నారు. వీణవంక ముద్దుబిడ్డ యఫ్ టీవీ అధినేత సీఈఓ,పాడి ఉదయ్ నందన్ రెడ్డి కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మీలాంటివారు చేసే ఈ గొప్ప కార్యక్రమం ద్వారా పేద కుటుంబాలు ఎన్నో వేల మంది విద్యార్థులు నిరుద్యోగ యువత కంప్యూటర్ ఉచిత శిక్షణ పొంది ప్రయోజకులయ్యారు కావున కంప్యూటర్ శిక్షణ నేర్చుకోవాలని విద్యార్థిని విద్యార్థులు ఎవరన్నా ఉన్నట్లయితే వీణవంక మండల కేంద్రంలో కంప్యూటర్ శిక్షణ కోసం యూనియన్ బ్యాంక్ ఆపోజిట్ ఉన్న కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందగలరని కోరుతున్నాం. పాడి ఉదయ్ నందన్ రెడ్డి తాత అయిన పాడి సుధాకర్ రెడ్డి మండలంలో పేద ప్రజలకు సేవలు అందించారు. వారి మరణ అనంతరం వారి కుమారులు,వారి మనవడు పాడి ఉదయ్ నందన్ రెడ్డి మండలం తోపాటు మరిన్ని మండలాల్లో పేద ప్రజలకు,పేద విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ అందిస్తూ, వారి కంపెనీలో విద్యార్థినీ విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. పేద విద్యార్థులకు చదువుకు పేదరికం అడ్డు కాకుండా వారి చదువులకు ఆర్థిక సహకారాలు అందిస్తున్నారని వారన్నారు.

## ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు..



**అంతర్గాం, జనంసాక్షి :**
రామగుండం పట్టణంలోని పవర్ హౌస్ గుట్టపై స్వయంభువుగా వెలిసిన శ్రీ ధనుర్ బాణా ఆంజనేయ స్వామి వారిని సోమవారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దంపతులు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆంజనేయ స్వామి ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రాంతీయ పవర్ హౌస్ గుట్టపై స్వయంభువుగా వెలసిన ఆంజనేయ స్వామి ఆలయం ప్రజల భక్తి, విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. భక్తుల సౌకర్యార్థం అవసరమైన అభివృద్ధి పనులకు నేను ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అని తెలిపారు.

## భీమన్న ఆలయంలో అపచారం..

### చెప్పులు వేసుకుని ఆలయ పరిసరాల్లోకి వచ్చిన భక్తుడు..



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (జనంసాక్షి)**
వేములవాడ రాజన్న అనుబంధ ఆలయమైన భీమేశ్వర ఆలయంలో అపచారం చోటుచేసుకున్నది. ఓ భక్తుడు ఆదివారం పాదరక్షలు ధరించి ఆలయ పరిసరాల్లో కూర్చున్న ఫోటోలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్నాయి. స్వామివారి దర్శనం కోసం ఓ భక్తుడు ఏకంగా పాదరక్షలు ధరించి లోనికి వచ్చాడు. ఉదయం 10.30 గంటల సమయంలో కోడెల మొదటి చెక్ పోస్ట్ సమీపంలో పాద రక్షలతో కూర్చున్న చిత్రాలు ప్రస్తుతం బయటపడ్డాయి. ఈ విషయాన్ని భద్రతా అధికారులు గమనించక పోవడంతో భక్తులు మండిపడుతున్నారు. ఆలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నిర్లక్ష్యంపై అధికారులపై చర్యలు తీసుకోవాలని భక్తులు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఆలయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

# ఉస్తెం శ్రీనివాస్ కు అరుదైన గౌరవం

○ మహాత్మాజ్యోతి బా పూలే జాతీయ అవార్డుకు ఎంపిక





**సుల్తానాబాద్,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు ఉస్తేమ్ శ్రీనివాస్‌కు మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధులు శ్రీనివాస్‌కు జాతీయ మహాత్మా జ్యోతి బాపూలే అవార్డుతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతనంగా మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డు అందుకున్న ఉస్తే మ్ శ్రీనివాస్ మాట్లాడుతూ, తాను చేస్తున్న సామాజిక పోరాటాలలో భాగంగా తనను గుర్తించి అత్యంత ప్రతిష్టాత్మకమైన మహాత్మ జ్యోతి భా పూలే జాతీయ అవార్డు అందుకోవడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరి గిందని, సమాజంలోని అట్టడుగు వర్గాలైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తానని తెలిపారు. మహా నీయుల అడుగుజాడల్లో నేటి యువత భాగ స్వామ్యం కావాలని శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఏప్రిల్ నెల మాసాంతం మహా నీయుల వారోత్సవాలలో భాగంగా అధికారులు ప్రజాప్రతినిధులు యువత స్వచ్ఛంద సేవ సంస్థలు సామాజికవేత్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై వివిధ మహనీయులు, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ భీమ్రావు రాంజీ అంబేద్కర్, జగజీవన్ రామ్, పూలే వంటి మహా నీయుల, జయంతి మహోత్సవ కార్య క్రమాలు చేయడం సమాజంలోని ఐక్యతకు నిదర్శనం అన్నారు. తనకు మహాత్మ జ్యోతి బాపూలే అవార్డు ఎంపికకు సహకరించిన ప్రతిఒక్కరికి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# కౌన్సిలర్ పాకం,సాయికిరణ్ ఆధ్వర్యంలో సీఎం సభకు తరలిన నేతలు



**సుల్తానాబాద్, 20(జనంసాక్షి):** పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు సోమవారం ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో ఆరవ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున కాటారంలో జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బాకం సాయికిరణ్ మాట్లాడుతూ కాటారం సభలో సీఎం రేవంత్ రెడ్డి రైతు భరోసా విడుదలపై ప్రత్యేక సందేశం ఇవ్వనున్నారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న సంక్షేమ పథ కాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని సాయికిరణ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ కుమార్ కిరణ్ హేమాన్ రాజు దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ సభకు తరలిన పార్టీ శ్రేణులు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** జగిత్యాల లో జరిగే ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు సుల్తానాబాద్ మండలం నుండి భారీగా కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. మున్సిపల్ పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్ళగా, మండలంలోని వివిధ గ్రామాల నుండి మాజీ ఎంపీపీ బాల రామారావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్, కాంపల్లి రాజు, తదితరులు వెళ్లారు.

# ఐకెపి సెంటర్లు లోవడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తూకం వేసిన మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, తాసిల్దార్ మారుతి రెడ్డి



**గంభీరావుపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి);** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కేంద్రంలోని, దమ్మన్నపేట, గై సింగవరం, సముద్ర లింగాపూర్, గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ, తాసిల్దార్ మారుతి రెడ్డి, చేతుల మీదుగా ప్రారంభించారు, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ధాన్యాన్ని దళారులకు అమ్ముకుండా నేరుగా ఐకెపి సెంటర్ లోకి తీసుకువచ్చి ధాన్యాన్ని ఆరబెట్టి ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు అమ్ముకోవాలని సూచించారు, తాసిల్దార్ మారుతి రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు వద్దకు తెచ్చి మద్దతు ధర పొందాలని, ధాన్యము ఆరబెట్టి మట్టి, పొల్లు ,లేకుండా 17 మ్యాచ్ వచ్చేట్టుగా చూసినట్లయితే 40 కిలోల 600 గ్రాములు తూకం వేసి కొనుగోలు చేస్తారని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి మద్దతు ధర పొందాలని తెలిపారు, ఈ కార్యక్రమంలో, తాసిల్దార్ మారుతి రెడ్డి తో పాటు, హర్ష హనుమాన్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, హమీద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ హనుమంత రెడ్డి, దమనపేట ఉప సర్పంచ్ హమీద్, వార్డు సభ్యులు, వేణు, ఏపీఎం జయసుధ, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.



# మల్లాపూర్ నూతన తాసిల్దార్ గా రామచందర్

**మల్లాపూర్ ఏప్రిల్ 20(జనంసాక్షి)** మల్లాపూర్ మండల నూతన తాసిల్దార్ కే రామచందర్ సోమవారం రోజున బాధ్యతలు తీసుకున్నాడు. ములుగు జిల్లా నుంచి డిప్యూటీ తాసిల్దారుగా పదోన్నతి పొంది మల్లాపూర్ తాసిల్దారుగా పూర్తి తాసిల్దారుగా బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సేవలను అందుబాటులో ఇస్తానని అన్నారు.

# సీఎం సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సుల్తానాబాద్,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఇంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో కాటారం నుస్తులాపూర్ జరిగే సీఎం సభకు అన్ని వార్డుల,నుండి బస్సులలో బయలుదేరి వెళ్లారు.

# ఇటుక బట్టీలలో కార్మికులకు రక్షణ కరువు

○ ఇటుక బట్టీలో పసిగుడ్డును కుక్కలు ఎత్తుకెళ్లి చంపిన వైనం

○ యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఘటన ○ చర్యలు తీసుకోవాలని పలువురి డిమాండ్

**సుల్తానాబాద్,ఏప్రిల్ 20(జనంసాక్షి) :** మండలంలోని ఓ ఇటుక బట్టీలో యాజమాన్య నిర్లక్ష్యంతో కనీసం రక్షణ లేక, కనీస సౌకర్యాలకు నోచుకోని ఇటుకబట్టి లో దారుణం చోటుచేసుకుంది. సభ్య సమాజం తలదించుకునే విధంగా మూడు సంవత్సరాల పసి గుడ్డును కుక్కలు ఎత్తుకొని వెళ్లి చంపిన హృదయాన్ని కలిచి వేసే సంఘటన చోటు చేసుకుంది.యాజమాన్య నిర్లక్ష్యంతో జరిగిన ఆ సంఘటనపై విచారణ చేసి యాజమాన్యం పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పలువురు మండల ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి సంఘటనలు మరే ఇటుక బట్టీలలో జరగకుండా జాగ్రత్తలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులు ఆదేశాలు జారీచేయాలని కోరారు.

# ఉపాధి హామీ పనుల్లో పర్యవేక్షణ లోపం?

కూలీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపణలు

**ముత్తారం ఏప్రిల్ 20 (జనంసాక్షి)** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనుల్లో పర్యవేక్షణ లోపాలు తీవ్రంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు పనులను సక్రమంగా పర్యవేక్షించకపోవడం వల్ల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. కొంతమంది కూలీలు పని ప్రదేశానికి వచ్చి మొదటి హాజరు నమోదు చేసి పనికి దూరంగా వెళ్తున్నారని తెలుస్తోంది.తరువాత తిరిగి వచ్చి రెండో క్యాప్చర్ వేసుకుని పూర్తి రోజు పని చేసినట్లు చూపిస్తున్నారని సమాచారం.దీంతో నిజంగా కష్టపడి పని చేస్తున్న కూలీలకు అన్యాయం జరుగుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పథకం లక్ష్యాలు దెబ్బతింటున్నాయని గ్రామస్తులు విమర్శిస్తున్నారు.మరికొన్ని గ్రామాలలో పాత పనులనే మళ్లీ చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.రెండు మూడు సంవత్సరాల క్రితం పూర్తి చేసిన పనుల ప్రదేశాల్లోనే తిరిగి పనులు జరుగుతున్నాయని చెబుతున్నారు.ఇలాంటి చర్యలు ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి దారితీస్తాయని అంటున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం

ప్రారంభించిన తాసిల్దార్ మారుతి రెడ్డి, కొమ్మిశెట్టి విజయ, పర్ష హనుమాన్లు

**గంభీరావుపేట ఏప్రిల్ 20 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ స్టేజి వద్ద, త్రినేత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చలివేంద్రం, మార్కెట్ చైర్మన్ కొమ్మిశెట్టి విజయ తిరుపతి, తాసిల్దార్ మారుతి రెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘాల ప్రతినిధి, పర్ష హనుమాన్లు చేతుల మీదుగా సోమవారం రోజు ప్రారంభించారు, మారుతి రెడ్డి మాట్లాడుతూ త్రినేత్రం స్వచ్ఛంద సంస్థ చేపడుతున్నటువంటి చలివేంద్రం, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు, వేసవికాలం దాహాన్ని తీర్చే చలివేంద్రం ఏర్పాటు చేయడం శుభ సూచికమని, దీన్ని ప్రజలందరూ సద్వినియోగంచేసుకోవాలని కోరారు, ఈ కార్యక్రమంలో త్రినేత్ర స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యులు, ఆటో యూనియన్ సభ్యులు, ప్రయాణికులు, పాల్గొన్నారు,

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించిన సర్పంచ్

**ముత్తారం ఏప్రిల్ 20(జనంసాక్షి)** ముత్తారం మండలం హరిపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ఆ గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సమత తిరుపతి మాట్లాడుతూ.. ప్రజా పాలన ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తుందని, ప్రతి లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందిస్తుందన్నారు. ఇంటి నిర్మాణాలకై ప్రభుత్వ సహాయ సహకారాల ఉంటాయని, లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు అలువోజు లావణ్య,చెనవేన పుష్ప లత ఇంటిలకు ముగ్గుతో మారుకోటు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సురేష్, ఉపసర్పంచ్ కూస తిరుపతి,గ్రామ కార్యదర్శి సతీష్, వార్డు సభ్యులు అద్దూరి మోహన్, ఎజ్జ లత, ఎగుర్ల జ్యోతి, రామంచ స్వరూప తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# లిఫ్ట్ ముసుగులో చోరీ



**ముస్తాబాద్ ఏప్రిల్ 20 (జనంసాక్షి)** ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామానికి చెందిన పొన్నాల యాదవ్వ అనే వృద్ధురాలు సోమవారం ఉదయం సిద్దిపేట నుండి ముస్తాబాద్ కు వస్తున్న క్రమములో సిద్దిపేట మూలమలుపు సమీపములో బస్ కోసం ఎదురుచూస్తున్న సందర్భములో ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనంపై లిఫ్ట్ ఇచ్చి బదనకల్ శివారులో ద్విచక్ర వాహనంపై నుంచి తోసేసి యాదవ్వ పై ఉన్న రెండు తులాల బంగారు ఆభరణాలను అపహరించాడు.ఈ సంఘటనకు సంబంధించి స్థానిక ఎస్సై గణేష్ కి సమాచారమివ్వగా సంఘటన స్థలానికి చేరుకొని సీసీ పుటేజీలను పరిశీలించగా నిందితుడు హెల్మెట్ ధరించి వున్నాడనీ,వాహనం నెంబర్ మహారాష్ట్ర కు చెందినది గా గుర్తించారు.నిందితుని కోసం క్షేత్రస్థాయిలో గాలింపు చర్యలు చేపట్టామని తెలిపారు. వెంటనే దొంగను పట్టుకుంటామని అన్నారు ఎస్సై గణేష్.